క్లుప్తంగా

కొండలమ్మ సన్నిధిలో చండీ హోమం

గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఆలయ ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి ఆధ్వర్యంలో చండీ హోమాన్ని నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకుని అమ్మవారి భక్తుల సర్వ శ్రేయస్సు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్య అభివృద్ధికి ఈ హోమాన్ని చేపట్టారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో కమిటీ ధర్మకర్తలు, ఆలయ అర్చకుడు శరశ్చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు అధ్యాపకులకు రీసెర్చ్ డిగ్రీలు

గుడ్లవల్లేరు: శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో అధ్యాపకులుగా పని చేస్తూ పరిశోధనలు చేసిన కె.సి.హెచ్.కిషోర్‌కుమార్, సి.హెచ్.రాంబాబు, డి.రాగవంశీ, పి.ఎస్.ఎస్.శ్రీధర్, టి.ఎస్.లీలావతిని వివిధ విశ్వవిద్యాలయాల నుంచి రీసెర్చ్ డిగ్రీలు వరించాయి. వీరిని శుక్రవారం ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ప్రసాద్ అభినందించారు. కాలేజీ చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి సత్యనారాయణరావు, సహ కార్యదర్శి రామకృష్ణ, సలహాదారుడు డాక్టర్ పి.రవీంద్రబాబు, మెంటార్ డాక్టర్ బి.కరుణకుమార్, అధ్యాపకులు అభినందించారు.

ఘనంగా వేణుగోపాల స్వామి గ్రామోత్సవం

పామర్రు: శ్రీరుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామివారి ఉత్సవ మూర్తులను శుక్రవారం ఉదయం గ్రామంలో మేళ తాళాలతో ఘనంగా ఊరేగించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల వెంబడి స్వామిని అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఇంటింటి వద్ద నిలిపి స్వామికి ఘనంగా స్వాగతం పలికి నీరాజన హారతులను అందజేశారు. ఊరేగింపు అనంతరం స్వామి వారిని ఆలయానికి తీసుకువచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఆలయంలో పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు ఆర్‌కేవీ అప్పలాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించామని ఆలయ ఈవో కె.వెంకటరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కె.ప్రభాకరరెడ్డి, ఆర్.రంగ ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో రైతన్నకు పెద్దపీట

గుడ్లవల్లేరు: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి తన ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేస్తున్నారని వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకరరావు అన్నారు. వడ్లమన్నాడు ఆర్బీకేలో గ్రామ స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. అకాల వర్షాల్లో తడిసిన ధాన్యాన్ని సైతం పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేయడాన్ని జగనన్న హయాంలోనే రైతులు చూస్తున్నారన్నారు. వైఎస్సార్ రైతు భరోసాతో పాటు ఆర్బీకేల ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలను సకాలంలో అందిస్తూ రైతు ప్రభుత్వంగా నిలుస్తుందని చెప్పారు.

క్షతగాత్రునికి అదనంగా రూ.3 లక్షల ఎల్‌ఓసీ

పామర్రు: రోడ్డు ప్రమాదంలో గాయపడిన పామర్రు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ధనాల నాగేంద్ర, కృపావతి దంపతుల కుమారుడు విద్యాసాగర్‌కి అదనంగా 3 లక్షల ఎల్‌వోసీ మంజూరైంది. పామర్రు గ్రామానికి చెందిన పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు నాగేంద్ర ఆర్థిక పరిస్థితిని గుర్తించి ఎమ్మెల్యే అనిల్‌కుమార్ వ్యక్తిగతంగా కొంత ఆర్థిక సహాయం చేయడమే కాకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితో మాట్లాడి ప్రభుత్వం తరఫున మణిపాల్ ఆస్పత్రిలో చేర్పించి, తొలుత రూ.7.50లక్షల ఎల్‌ఓసీ ఆర్డర్ అందజేశారు. ప్రస్తుతం క్షతగాత్రునికి మరింత మెరుగైన వైద్యం చేయించాలని వైద్యుల సూచనల మేరకు స్పందించిన ఎమ్మెల్యే అదనంగా మరో రూ.3 లక్షలను ఎల్‌ఓసీగా బాధిత కుటుంబానికి మంజూరు చేయించారు. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ చొరవ తీసుకుని మొత్తం రూ.10.5 లక్షలను ఎల్‌వోసీగా అందించడం అభినందనీయమని పామర్రు వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు అన్నారు.

ప్రతిష్ఠా మహోత్సవాలకు శ్రీకారం

ముదినేపల్లి రూరల్: మండలంలోని చినపాలపర్రులో శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలకు శనివారం శ్రీకారం చుట్టారు. స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ ఈ నెల 7న జరుగుతుంది. ఇందుకు సంబంధించి శుక్రవారం ఉదయం గోపూజ, విష్వక్సేన పూజలు నిర్వహించి ప్రతిష్ఠ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

సిబ్బంది సమయ పాలన పాటించాలి

ముదినేపల్లి రూరల్: గ్రామ సచివాలయల సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపీడీవో పి.మల్లీశ్వరి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని సచివాలయాల సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయాల్లో స్పందన కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలన్నారు.

పెన్షనర్లకు నేడు ఈకేవైసీ

ముదినేపల్లి రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రభుత్వ పెన్షనర్లకు శనివారం ఉదయం నుంచి ఈకేవైసీ నిర్వహిస్తామని ఎంపీడీవో పి.మల్లీశ్వరి శుక్రవారం తెలిపారు. పెన్షనర్లు ఈకేవైసీ చేయించుకోవడానికి ఆధార్ కార్డు పెన్షన్‌కు లింకైన మొబైల్ నెంబరు కల్గిన సెల్‌ఫోన్‌తో హాజరు కావాలని కోరారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు



రొయ్యూరులో సొసైటీ భవనాన్ని ప్రారంభించిన బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు

పామర్రు(తోట్లవల్లూరు): రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వ్యవసాయంతో పాటు సహకార రంగాన్ని కూడా అన్ని విధాలుగా బలోపేతం చేస్తోందని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన పీఏసీఎస్ భవనాన్ని పామర్రు శాసన సభ్యుడు కైలే అనిల్ కుమార్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని సహకార సంఘాలను అభివృద్ధి చేస్తూ బడ్జెట్‌లో నిధులను కేటాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇతర బ్యాంక్‌లతో పోలిస్తే సహకార బ్యాంక్‌ల్లో తక్కువ వడ్డీతో రుణాలు పొందేలా అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. పామర్రు నియోజకవర్గంలో గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు'(పీఏసీఎస్)ను కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో మరమ్మతులతో పాటు నూతన భవనాల నిర్మాణాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని 15 సంఘాలలో రూ.3.11 కోట్ల నిధులతో శిథిలావస్థలో ఉన్న వాటిని తొలగించి నూతన భవనాల ఆధునికీకరణ పనులు, మీటింగ్ హాలు, కొత్త గోడౌన్‌లు నిర్మించడంతో పాటు మరికొన్నింటికి మరమ్మతులు చేయించామని అన్నారు. దీనితో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలు ప్రభుత్వ చొరవతో పరిష్కారమయ్యాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు ఈడ్పుగంటి రాజామణి, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మర్రెడ్డి శేషురెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు మోర్ల రామచంద్రరావు, గ్రామ సర్పంచ్ ప్రభుదాసు, పీఏసీఎస్ అధ్యక్షుడు లుక్కా విజయ్, యువ నాయకులు మోర్ల పూర్ణ ప్రసాద్, నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ వల్లభాపురపు రత్నాకర్, మండల వైస్ ఎంపీపీ మెళ్లంపల్లి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల నాయకుడు దేవరపల్లి చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ పెనుమత్స కోటేశ్వరరావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

ఆర్డీవో పి.పద్మావతి



మల్లాయపాలెం జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్

గుడివాడరూరల్: జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వేగంగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆర్డీవో పి.పద్మావతి ఆదేశించారు. మండల పరిధిలోని మల్లాయపాలెం గ్రామంలోని జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను గుడివాడ మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, హౌసింగ్ అధికారులతో కలసి శుక్రవారం ఆమె పరిశీలించారు. తొలుత ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న తీరును, లబ్ధిదారులకు అందజేస్తున్న మెటీరియల్స్‌ను తనిఖీ చేశారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్క పేదవాడికి సొంత ఇల్లు కలిగి ఉండాలనే ఉద్దేశంతోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాన్ని మంజూరు చేశారన్నారు. ప్రభుత్వ ఆశయ సాధనకు లబ్ధిదారులు అందరూ ఇళ్ల నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని కోరారు. జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. కాలనీల్లో మౌలిక వసతులైన తాగునీరు, రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ తదితర వసతులన్నిటికీ అత్యంత ప్రాముఖ్యత ఇస్తుందన్నారు. లబ్ధిదారులందరూ వీలైనంత త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆకాంక్షించారు. మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం చేసే లబ్ధిదారులకు ప్రభుత్వం సబ్సిడీపై అందజేసే మెటీరియల్స్‌ను సద్వినియోగం చేసుకుని వీలైనంత త్వరగా నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. హౌసింగ్‌శాఖ అధికారులు ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ ఎం.రామోజీ నాయక్, డెప్యూటీ ఎగ్జిక్యూటివ్‌ఇంజినీర్ (పామర్రు) నిరీక్షణరావు, గుడివాడ ఏఈ సుబ్బారావు, మున్సిపల్, గృహ నిర్మాణశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మెరుగైన వైద్యమే లక్ష్యం



కొండిపర్రులో ఆరోగ్య వివరాలను తెలుసుకుంటున్న జిల్లా వైద్యాధికారి గీతాబాయి

కొండిపర్రు(పామర్రు): ప్రతి ఇంటికీ మెరుగైన వైద్య సేవలను అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా వైద్య అధికారి డాక్టరు గీతాబాయి అన్నారు. మండలంలోని నిమ్మకూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని కొండిపర్రు గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని అవసరమైన వైద్య పరీక్షలు అందుతున్నాయని, మందులు సక్రమంగా ఇస్తున్నారని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే సందర్భంగా గ్రామాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో గుంటలు ఉండి నీరు నిల్వ ఉన్న చోట్ల బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించాలని అన్నారు.ప్రతి ఇంటికీ వెళ్లి వైద్య సేవలను అందించటమే కాకుండా వారికి నెలకు సరిపడా మందులను ఇవ్వాలని అన్నారు. గర్భిణులు, బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి ఆరోగ్య రక్షణకు తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే సదుద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన పీపీసీ కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తూ ఉండాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సయ్యద్ అమీర్, నిమ్మకూరు వైద్యాధికారి కె.జ్యోతి, పీహెచ్‌ఎన్ ఎస్‌కే సైదాబి, హెల్త్ ఎడ్యుకేటర్ ఎ.రామలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ నరేంద్ర, ఏఎన్‌ఎం ఉమాశ్రీ, 104 వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

- నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్
- డీఎస్పీకి స్వాగతం పలికిన పోలీస్ అధికారులు, సిబ్బంది



నూతన డీఎస్పీ శ్రీకాంత్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టూటౌన్ సీఐ తులసీధర్

గుడివాడరూరల్: గుడివాడ డివిజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడతామని డీఎస్పీ పి.శ్రీకాంత్ అన్నారు. గుడివాడ డీఎస్పీగా ఇటీవల బదిలీపై వచ్చిన శ్రీకాంత్ శుక్రవారం డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. తొలుత డీఎస్పీకి వన్ టౌన్, టూటౌన్, తాలూకా సీఐలు గోవిందరాజులు, బి.తులసీధర్, కేఎన్‌వీ జయకుమార్ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీకాంత్ మాట్లాడుతూ అధికారులు, ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా గుడివాడ డివిజన్‌లో పోలీస్ సేవలను సమర్థంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. గుడివాడ డివిజన్‌లో పోలీస్‌శాఖ నిర్వహిస్తున్న మంచి పనులను కొనసాగిస్తానని వివరించారు. గుడివాడ డివిజన్‌లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులు, సిబ్బందితో సమర్థంగా విధులు నిర్వహించేందుకు తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు ఎస్ఐలు, పోలీస్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభమైన క్రీడా శిక్షణ తరగతులు



క్రికెట్ ఆడి క్రీడలను ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ

గుడివాడ టౌన్: స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేసిన ఘనత గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంకే దక్కుతుందన్నారు. వివిధ క్రీడల్లో శిక్షణ ఇస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న స్టేడియం కమిటీ సేవలను ఆయన అభినందించారు. స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి శివ సుబ్రహ్మణ్యేశ్వరరావు(చంటి) మాట్లాడుతూ మొత్తం 14 క్రీడలకు సంబంధించి 1100 మంది క్రీడాకారులకు ఇక్కడ శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, కమిటీ శాశ్వత సభ్యులు బొగ్గరపు తిరుపతయ్య, నెరుసు శేషగిరిరావు, దొప్పలపూడి రవి, కె.రంగప్రసాదు, కోచ్‌లు, స్టేడియం సిబ్బంది పాల్గొన్నారు.

మొవ్వలో కుండపోత వర్షం

మొవ్వ: మొవ్వ మండలంలో శుక్రవారం మధ్యాహ్నం వాతావరణం ఒక్కసారిగా మారి కురిసిన కుండపోత వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. సుమారు రెండు గంటలకు పైగా ఎడతెరిపి లేకుండా వర్షం కురవటంతో కొన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రహదారులపై వర్షం నీరు నిలిచి రోడ్లు నీటి తటాకాలుగా మారాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అకాల వర్షాలు పంటలకు భారీ నష్టాన్ని చేకూరుస్తున్నాయని రైతులు వాపోతున్నారు.

విశ్వేశ్వరస్వామి ఆలయంలో ముగిసిన కల్యాణోత్సవాలు

మండవల్లి: మండలంలోని లింగాల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ గంగా విశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి వారి కల్యాణోత్సవాలు ముగిశాయి. ఉదయం స్వామి వారికి పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. పవళింపు సేవ కార్యక్రమంతో ఉత్సవాలు ముగియనున్నట్లు ఈఓ శ్రీనివాసరావు అన్నారు. ఆలయ చైర్మన్ ఆర్.తిరుమల యశోధరరావు, కార్యనిర్వహణాధికారి శింగనపల్లి శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం పరిశీలన

కైకలూరు: చేప పిల్లల గ్యాస్ ప్లాంట్ నిర్మాణాన్ని మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ(ముడా) ప్లానింగ్ ఆఫీసర్ సృజన కుమారి శుక్రవారం పరిశీలించారు. కైకలూరు మండలం సర్సాయిపాలెంలో నిర్మిస్తున్న ప్లాంట్‌పై ఇటీవల కైకలూరులో జరిగిన స్పందన కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు గ్రామస్తులు అర్జీ అందించారు. ఆక్సిజన్ ప్లాంట్ వల్ల గ్రామంలో తాగునీటికి ఇబ్బందులు కలుగుతాయని గ్రామస్తులు అధికారుల ఎదుట చెప్పారు. పరిశీలించి పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని అధికారులు చెప్పారు. సర్పంచ్ కొవ్వూరి రాధాకృష్ణ, రమేష్, శివనాగరాజు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా స్వామివారి రథోత్సవం



స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకువెళుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: రెండో పూరీగా ప్రసిద్ధి చెందిన వడాలి శ్రీజగన్నాథస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సత్యభామ రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి కల్యాణం గురువారం రాత్రి కనులపండువగా జరిగింది. కల్యాణానికి స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ముఖ్య అతిథిగా హాజరై మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ చైర్‌పర్సన్ మర్రివాడ సుబ్బలక్ష్మి, ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణ చేశారు. శుక్రవారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

ఎమ్మెల్సీ జయమంగళకు అపూర్వ స్వాగతం

మండవల్లి: మండలంలోని చింతపాడు గ్రామానికి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)తో కలిసి తొలిసారిగా శుక్రవారం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పూల వర్షం కురిపించి హారతులు పట్టారు.

ఘనంగా మల్లికార్జునస్వామి కల్యాణం

ఎలకుర్రు(పామర్రు): గ్రామంలో ఉన్న శ్రీ భ్రమరాంబ చెన్న మల్లికార్జునస్వామి వారి కల్యాణ మహోత్సవం గురువారం అర్ధరాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కాశీనాథుని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కల్యాణ మహోత్సవానికి పావులూరి కిషోర్ శర్మ యాజ్ఞికం నిర్వహించారు. ఈ సందర్భంగా గయోపాఖ్యానం(వార్ సీన్), రామాంజనేయ యుద్ధం, సుయోధన మయసభ కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. అర్ధరాత్రి 2 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం మేళ తాళాలతో వేద మంత్రాలతో శాంతి కల్యాణం రమణీయంగా నిర్వహించారు. ప్రముఖ హరికథకులు హరికథాగానాలు చేశారు. తరకటూరి రాధాకృష్ణ శివకల్యాణం, చిన్నాపురం బాల సరస్వతి నాట్యమండలి కళాకారులచే సత్య హరిశ్చంద్ర నాటకాన్ని ప్రదర్శించారు. వీరభద్రుని పళ్లెం పట్టుకుని భక్తులు నారసాలు వేసుకుని పురవీధుల్లో చిందులు వేస్తూ ఊరేగింపు జరిపారు. సంగీత కళాకారుడు రాజు వేణుగానం భక్తులను అలరించింది. అనంతరం స్వామివారి రథోత్సవ సేవ జరిగింది. భక్తులు తమ ఇళ్ల వద్ద స్వామివారికి మొక్కుబడులు సమర్పించారు.

ఘనంగా బుద్ధపౌర్ణమి

గుడివాడ టౌన్: బుద్ధపౌర్ణమి మహోత్సవాలు శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాతబైపాస్ రోడ్‌లోని బౌద్ధ స్థూపం వద్ద బుద్ధుని జ్ఞాన సందర్శన సంభాషణా యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత బుద్ధ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆదిమాంధ్ర సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు, బుద్ధ యాత్రా నిర్వాహకులు గోగులమూడి రామకృష్ణ, కొక్కిలిగడ్డ శ్యాము, భాగ్యారావు, ఎం.నాగరాజు, వాసె మురళి, అసిలేటి నిర్మల, బొడ్డు విల్సన్, దారం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

నాటక రంగ పూర్వ వైభవానికి కృషి చేద్దాం

జాతీయ స్థాయి నాటిక పోటీలు జయప్రదానికి వినతి

గుడివాడ టౌన్: కళలకు కళాకారులకు పుట్టినిల్లు అయిన గుడివాడ పట్టణానికి నాటక రంగంలో పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి తాము చేసే ప్రయత్నానికి సహకరించాలని, జాతీయస్థాయి నాటిక పోటీలను జయప్రదం చేయాలని కృష్ణా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ కళాపరిషత్ గుడివాడ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎస్పీఎస్ హైస్కూల్‌లోని కఠారి సత్యన్నారాయణ కళా ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నాటకరంగం రోజురోజుకు సమాజానికి దూరమవుతున్న తరుణంలో దానిని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఈనెల 7, 8, 9 తేదీలలో జాతీయ స్థాయి నాటక పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 1962లో మాజీ ఎమ్మెల్యే కఠారి సత్యన్నారాయణ, పట్టణ ప్రముఖులు కాజా వెంకట్రామయ్య పట్టణంలో ఆంధ్రనాటక పరిషత్ ఆధ్వర్యంలో ఈ విధమైన జాతీయ స్థాయి నాటక పోటీలు నిర్వహించారన్నారు. గుడివాడలో నాటక రంగానికి పూర్వ వైభవాన్ని తీసుకు వచ్చే ప్రయత్నంలో భాగంగా తాము ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు జాతీయ స్థాయి నాటక పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రయత్నానికి సహకరించవలసిందిగా కోరారు. ఈనెల 7వ తేదీన నిజామాబాద్ వారిచే అసురవేదం, హైదరాబాద్ వారిచే అందిన ఆకాశం, తాడేపల్లి వారిచే మనస్విని నాటిక ప్రదర్శనలు జరుగుతాయన్నారు. ఈనెల 8న పెదకాకాని వారిచే ఆస్తికలు, విజయవాడ వారిచే స్వర్ణకమలాలు, గుంటూరు వారిచే అతీతం, గుడివాడ వారిచే పితృదేవోభవ, 9వ తేదీ శ్రీకాకుళం జిల్లా బోరివంక వారిచే కొత్త పరిచయం, కరీంనగర్ వారిచే చీకటి పువ్వు, పొన్నూరు వారిచే సంపద నాటికలు ప్రదర్శిస్తారన్నారు. ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటలకు ఈ నాటికలు ప్రారంభమవుతాయన్నారు. వర్షం వచ్చినా ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పీవీ సత్యన్నారాయణ, ఆర్‌వీఎల్ నరసింహారావు, నరహరశెట్టి ప్రసాదు, దూపం చంద్రశేఖర్, ఎస్.మల్లిక్, మీరా హుస్సేన్, ఐ.అరవింద్, ఎల్.రాధాకృష్ణ, ఏఎస్‌వీఎస్ ప్రసాదు, పి.శ్రీను, కేకే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అదనపు ఉద్యోగులతో రీ సర్వే పూర్తిచేయిస్తాం

ఉయ్యూరు ఇన్‌చార్జి ఆర్డీవో కిషోర్



గ్రామాల్లో రీసర్వే రికార్డులను పరిశీలిస్తున్న ఉయ్యూరు ఇన్‌చార్జి ఆర్డీవో కిషోర్

పామర్రు: మండల పరిధిలో రీ సర్వే పనులు సత్వరమే పూర్తయ్యేందుకు అదనపు ఉద్యోగులను వినియోగించి పనులు పూర్తిచేయిస్తామని ఉయ్యూరు ఇన్‌చార్జి ఆర్డీవో ఐ.కిషోర్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు రీసర్వే రికార్డులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని 21 రెవెన్యూ గ్రామాల్లో 7 గ్రామాల్లో రీసర్వే పనులు పూర్తిచేస్తామన్నారు. మిగిలిన 16 గ్రామాల్లో కూడా పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అదనపు సిబ్బందిని తీసుకువచ్చి పనులు చేయిస్తామని అన్నారు. యుద్ధప్రాతిపదికన మండల పరిధిలో సర్వే రాళ్లను వేయిస్తున్నామన్నారు. ఆధునికీకరించిన నూతన విధానంతో ఈ ప్రక్రియను పూర్తిచేయిస్తున్నామని అన్నారు. కంటిన్యూస్ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్(కార్స్) పద్ధతి ద్వారా సాంకేతికతను వినియోగించి వ్యవసాయ భూముల సర్వే నిర్వహించామని అన్నారు. గ్రామ సరిహద్దుల నిర్ణయం, ప్రభుత్వ భూముల గుర్తింపు రైత్వారీ భూముల గుర్తింపు నిర్వహించామని అన్నారు. రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను ప్రక్షాళన చేసి దాని ప్రకారం సర్వే నిర్వహించి రైతుల భూములకు సరిహద్దులను నిర్ణయించామని అన్నారు. సరిహద్దు రాళ్లను త్వరితగతిన ఏర్పాటుచేయాలని ఆదేశించారు. సర్వే విభాగం ఏడీ గోపాల రాజా, తహసీల్దార్ వి.వి.భరత్‌రెడ్డి, మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా పాల్గొన్నారు.

భక్తులను అలరించిన నరసింహ కోలలు



ఆలయంలో నరసింహ కోలలను నిర్వహిస్తున్న నిర్వాహకులు

జుఝువరం(పామర్రు): గ్రామంలో ఉన్న శ్రీయోగానంద లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన నరసింహ కోలలు భక్తులను అలరించాయి. తొలుత ఆలయంలో నరసింహ స్వామికి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో భక్తులతో నరసింహ కోలలను అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలకు రకరకాల పుష్పాలతో అలంకరించి విశేష పూజలు చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను గ్రామంలో అంగరంగ వైభవంగా ఊరేగించారు.ఆలయంలో పూజా కార్యక్రమాలను రొంపిచర్ల సాయి, రొంపిచర్ల ధన వెంకట సత్యనారాయణాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

ముత్యాలమ్మ ఆశీస్సులు అందరికీ దక్కాలి

కైకలూరు: ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ప్రసరించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చెప్పారు. గోకర్ణపురంలో అమ్మవారి జాతర మూడో వార్షికోత్సవంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేశారు.

ముగిసిన మీసాల వెంకన్న బ్రహ్మోత్సవాలు

మీసాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కైకలూరు శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ నెల 3 నుంచి ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. చివరి రోజు స్వామివారికి పవళింపు సేవ జరిగింది. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొప్పన శివకుమార్, ఆలయ ఈవో వీఎన్‌కే శేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

కైకలూరు: ప్రజలు ఆధ్యాత్మిక చింతనతో జీవనం సాగించాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. కలిదిండి మండలం సానారుద్రవరంలో సీతారామలక్ష్మణ సమేత రామభక్తాంజనేయస్వామి నూతన విగ్రహ, కోరుకొల్లులో కార్యసిద్ధి దత్తసాయి సేవమందిరం శిఖరం, విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాల్లో శుక్రవారం పాల్గొన్నారు.

శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం
కొల్లేటికోట గ్రామం, కైకలూరు మండలం, ఏలూరుజిల్లా.

లైసెన్స్ హక్కునకు టెండర్ కమ్ బహిరంగ వేలం పాట ప్రకటన

ఏలూరు జిల్లా, కైకలూరు మండలం, కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం [illegible] 3 [illegible] 1. [illegible] లైసెన్స్ హక్కునకు, 2. [illegible] లైసెన్స్ హక్కునకు ది. 22-05-2023 సోమవారం ఉదయం గం.11.00 లకు [illegible] 3వ [illegible] శ్రీ అమ్మవారి దేవస్థానమునకు [illegible] మండవల్లి మండలం, P. గన్నవరం గ్రామం [illegible] సర్వే నెం. 172 లో గల ఎ.6.95 సెంట్లు [illegible] ది. 22 05 2023 సోమవారం సాయంత్రం గం .4.00 లకు మండవల్లి మండలం, P. గన్నవరం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద [illegible] G.O.MS.NO.420 తేది. 9 11 2015 [illegible]

క్ర. నెం.	వివరములు				ధరావత్తు రూ.	పాట కాలము
1)	[illegible]				50.000/-	ది. 27.06.2023 నుండి ది. 26.06.2025 వరకు
2)	[illegible]				2,000/-	ది. 13-07-2023 నుండి ది. 12-07-2025 వరకు
3)	భూమి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణము	భూమి స్వభావం	ధరావత్తు మొత్తం	లీజు కాలము పరిమితి
	మండవల్లి మండలం పి. గన్నవరం గ్రామం	172	6.95 సెంట్లు	[illegible]	50.000/-	ది. 13.7.2023 నుండి ది. 12.7.2026 వరకు

గమనిక :- [illegible]

కొల్లేటికోట, ది. 04-05-2023.

శ్రీ అమ్మవారి సేవలో
[illegible], చైర్మన్
మరియు
ధర్మకర్తల మండలి సభ్యులు

(సం) [illegible]
కార్యనిర్వహణాధికారి,
సెల్ : [illegible]

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

గుడివాడ డివిజన్
99516 02865 (గుడివాడ)
99516 02985 (కైకలూరు)
90105 77706 (పామర్రు)

Office mail : sakshiads@gmail.com